

# 5. ఉగాది పండుగ

**నేపథ్యం:**

- పండుగలు ప్రజల ఆశలకు, ఆశయాలకు దర్పణాలు, ఐక్యతకు, ప్రగతికి ప్రతిరూపాలు. ఆనందానికి, మనోరంజనమునకు నిలయాలు.
- జతపరచండి.

| | | |
|---|---|---|
| శ్రీ కృష్ణజయంతి | – | గుడిపాడ్వా |
| ఉట్లపండుగ | – | జన్మాష్టమి |
| ఉగాది | – | దహిహండి |

సాధారణంగా నూతన సంవత్సర ప్రారంభంలో కొన్ని మంచి నిర్ణయాలు తీసికొని వాటిని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేసుకోవడం పరిపాటి.


ఇప్పుడు ఉగాది పండుగ సందర్భంగా శ్రీ గుండాల వెంకట కృష్ణారావు గారు ఏవిధంగా మెలగడం అలవర్చుకోవాలని చెప్పారో కింది గేయం చదివి తెలుసుకుందాం.

వచ్చిందండీ! వచ్చింది!
'ఉగాది' పండుగ వచ్చింది!
తెచ్చిందండీ! తెచ్చింది!
'ఉగాది' పచ్చడి – తెచ్చింది! 1.


తీపీ–చేదూ–వగరూ–పులుపుల
నోరూరించే పచ్చడిదండి!
కష్ట–సుఖమ్ముల సమ్మేళనమే
జీవితమంచును చెప్పును లెండి! 2.

మంచిని పట్టుకు మెలగాలోయ్!
కొంచెము సాయము చేయాలోయ్!
ధన ధాన్యాదులు నిండాలోయ్!
ధర్మం – న్యాయం – ఉండాలోయ్! 3.

లోకం పోకడ తెలియాలోయ్!
దౌర్జన్యము నెదిరించాలోయ్!
'సత్యం–ధర్మం' – పండాలోయ్!
సాధుత్వంతో మెలగాలోయ్! 4.



పిన్నలు – పెద్దలు పెరగాలోయ్!
మంచి మనసుతో ఉండాలోయ్!
ఈర్ష్యా–ద్వేషము మానాలోయ్!
ఎల్లరు ఒకటై ఉండాలోయ్! 5.



మాతృదేశమే గొప్పదిరా!
స్వర్గ సీమనే మించునురా!
తల్లిని మించిన దైవం లేదని
చాటి చెప్పుచూ బ్రతకాలోయ్! 6.



తెలుగు జిలుగులే వెలగాలోయ్!
అంతా ఒకటై నిలవాలోయ్!
'నా–నీ' భేదం పోవాలోయ్!
ఐక్యతతో మనముండాలోయ్! 7.

వచ్చిందండీ! వచ్చింది!
'ఉగాది' పండుగ వచ్చింది!
తెచ్చిందండీ! తెచ్చింది!
'శుభాకాంక్షలే తెచ్చింది!! 8.



## I. వినండి–సంభాషించండి.

1. ఉగాది పండుగ ఎప్పుడు వస్తుంది?
2. మహారాష్ట్రలో ఉగాది పండుగను ఏ విధంగా జరుపుకొంటారు?

## II. చదవండి–ఆలోచించండి–రాయండి.

**పదజాలాన్ని పెంపొందించుకుందాం–భావాన్ని నేర్చుకుందాం.**

దౌర్జన్యము = చెడ్డతనము; సమ్మేళనము = కూడిక, సమావేశము; ద్వేషం = పగ, శత్రుత్వం;
ఈర్ష్య = ఓర్వలేకపోవడం (ఓర్వలేనితనం)

1. ఉగాది పండుగ వచ్చింది.
2. ఆ రోజు మనం తినే పచ్చడి తియ్యగా, చేదుగా, వగరుగా, పుల్లగా ఉంటుంది. (అంతేకాదు ఇది ఉప్పగా, కారంగా కూడా ఉంటుంది) మనకి నోరు ఊరిస్తుంది. జీవితమంటే కష్టం, సుఖం కలిసి ఉంటాయని మనకి తెలియజేస్తుంది.
3. ప్రజలందరూ మంచితనంతో కలిసిమెలిసి ఉండాలి. అందరికీ సహాయం చేయాలి. ధర్మాన్ని, న్యాయాన్ని కలిగి ఉండాలి. అందరి ఇళ్ళు ధన, ధాన్యాలతో కళకళలాడుతుండాలి.
4. లోకం యొక్క ధోరణి తెలుసుకోవాలి. దౌర్జన్యాన్ని ఎదిరించాలి. సత్యాన్ని ధర్మాన్ని పాటిస్తూ ఉండాలి. అందరితో అణకువగా నడుచుకోవాలి.
5. పిల్లలు, పెద్దలు మంచి మనసుతో ఉండాలి. ఈర్ష్యా, ద్వేషాలు మాని అందరు ఒకటిగా ఉండాలి.
6. మాతృదేశం స్వర్గం కంటె గొప్పది. తల్లిని మించిన దైవం లేదని ఎలుగెత్తి చాటుతూ బ్రతకాలి.
7. తెలుగువారి గొప్పదనం వెలగాలి. అందరూ ఒకటిగా ఉండాలి. నువ్వు–నేను అన్న తేడా ఉండకూడదు. కలిసి మెలసి ముందుకు సాగాలి.
8. ఈ విధంగా మనమంత ఐక్యంగా ఉండాలని మనందర్ని ఒకటిగా చేయడానికి ఉగాది పండుగ వచ్చింది. మనందరికి మంచి జరగాలని శుభాకాంక్షలు తెలుపుచున్నది.

## III. కృత్యము

**కింది గేయచరణాలను చదివి సూచనానుసారం కృత్యాలు చేయండి.**

**అ. (i) జవాబులు రాయండి.**

1. కవి పండాలన్నవి —
2. కవి ఉండాలన్నవి —



**(ii) గేయంలోని ఏవేని రెండు ప్రాస పదాలను ఏరి రాయండి.**

| పాఠ్యభాగములోని క్రింది 3, 4 గేయ చరణాలను చదివి సూచనానుసారం కృత్యాలు చేయండి. |
|---|

**ఆ. దేశంలోని ప్రజలు ఏ విధంగా ఉండాలని కవి తెలుపుచున్నాడో మీ సొంతమాటల్లో రాయండి.**

## IV. చదవండి–చర్చించండి–రాయండి.

**అ. జవాబులు రాయండి.**

1. ఉగాది పండుగను ఎందుకు జరుపుకుంటారో చర్చించండి.
2. ఉగాది పచ్చడి ఏమని ప్రబోధిస్తుంది?
3. జనులు ఏ విధంగా ఉండాలని 'ఉగాది' గేయంలో కవి తెల్పారు.

ఆ. కుండలీకరణములో ఇచ్చిన పదాలను ఉపయోగించి ఖాళీలను పూరించండి.

(ద్వేషం, జిలుగు, దౌర్జన్యము, తల్లిని, న్యాయం)

1. ధర్మం ________________ ఉండాలోయ్
2. ________________ నెదిరించాలోయ్
3. ఈర్ష్యా ________________ మానాలోయ్
4. ________________ మించిన దైవములేదు.
5. తెలుగు ________________లే వెలగాలోయ్

ఇ. క్రింది వాటిని జతపరచుము.

| | 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|---|
| 1. | ధన | అ) | పోకడ |
| 2. | పిన్నలు | ఆ) | ధాన్యాదులు |
| 3. | లోకం | ఇ) | మనసు |
| 4. | కష్ట | ఈ) | పెద్దలు |
| 5. | మంచి | ఉ) | సుఖమ్ముల |
| | | ఊ) | ధైర్యము |

### చదువుకుందాం - చకితులమౌదాం

1. మీకు తెలుసా! తెలుగు భాషకు దాదాపు ముప్పయి మాండలికాలు వాడుకలో ఉన్నాయి.
2. మారిషస్‌లో రేడియో, టీవీలలో తెలుగు కార్యక్రమాలు ప్రసారమవు తుంటాయి.
3. మయన్మార్ రాజధాని యాంగన్‌లో ఒక తెలుగు గ్రంథాలయం ఉంది. దాని పేరు **'శ్రీయోగి వేమన గ్రంథాలయం'**
4. మయన్మార్ ఒక వీధికి అతిపెద్ద నగరాలలో ఒకటైన మాలమ్యీన్‌లో **'మల్లెపూల దిబ్బ'** అనే అచ్చ తెలుగు పేరు ఉన్నది.

## V. స్వీయస్పందన

1. ఉగాది పండుగను మీరు ఎలా జరుపుకొందురో మీ సొంతమాటల్లో రాయండి.
2. ఉగాది పచ్చడిని ఎలా తయారు చేస్తారో మీ సొంతమాటల్లో రాయండి.

## VI. భాషావగాహన

ఆ. గీతగీసిన ప్రత్యయాలు, ఏ విభక్తులో గుర్తించి పట్టికలో రాయండి.

| | ప్రత్యయాలు | విభక్తులు |
|---|---|---|
| 1. | ధన ధాన్యాదు<u>లు</u> నిండాలోయ్. | ________________ |
| 2. | మంచి<u>ని</u> పట్టుకు మెలగాలోయ్. | ________________ |
| 3. | సాధుత్వం<u>తో</u> మెలగాలోయ్. | ________________ |

ఆ. కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.

1. సత్యము x [ ]
2. ధర్మము x [ ]
3. న్యాయము x [ ]
4. [ ] x అనురాగము

ఇ. సంధి విడదీసి రాయండి.

1. జీవితమంచు : ..................................... + .....................................
2. ధాన్యాదులు : ..................................... + .....................................
3. శుభాకాంక్షలు : ..................................... + .....................................

**VII. సృజనాత్మకత**

అ. 1. వివిధ రాష్ట్రాల్లో ఉగాది ఎలా జరుపుకుంటారో అంతర్జాలము ద్వారా తెలుసుకొని రాయండి.

2. తెలుగు దేశపు అభివృద్ధికి పాటుపడిన వ్యక్తుల గురించి అంతర్జాలము ద్వారా తెలుసుకొని రాయండి.

3. చిత్రాన్ని చూచి ఈ పండుగను మహారాష్ట్రలో ఏ విధంగా జరుపుకుంటారో రాయండి.

4. ఉగాది సందర్భంగా సొంతంగా రాసిన శుభాకాంక్షలను వాట్స్అప్ ద్వారా మీ స్నేహితులకు, బంధువులకు పంపించండి.



ఆ. **అనువాదం: తెలుగులోకి అనువదించండి.**

1. Unity is strength ___________________________
2. I love my Motherland ______________________
3. Help others _______________________________
4. Respect your Parents. ______________________

**VIII. జట్టుపని :** ఉగాది పచ్చడిని ఏవిధంగా తయారు చేస్తారో అంతర్జాలం ద్వారా సేకరించండి. విద్యార్థులు రెండు జట్లుగా ఏర్పడి పచ్చడిని తయారు చేసి చక్కగా తినండి/త్రాగండి.

### సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానము (ICT)

యూనికోడ్ ఫాంట్ల వల్ల సునాయాసంగా కంప్యూటర్‌లో తెలుగు టైప్ చేయవచ్చు. ఫాంట్ అనగా ఒకే శైలిలోని అచ్చు అక్షరాల మొత్తం అనవచ్చు. యూనికోడ్ ఫాంట్ (Unicode font) అనునది పెక్కు అక్షరాలు, చిహ్నాలు, అంకెలు మొదలగు వాటితో కూడిన కంప్యూటర్ ఫాంట్

ప్రాంతీయ భాషలలో కంప్యూటర్ పై పని చేయుటకు మొదటి ప్రాంతీయ భాషను, మనకు కావలసిన కీబోర్డ్ లే అవుట్‌ను ఎన్నుకోవాలి. తరచుగా వాడే కీబోర్డ్‌లు రెండు రకాలు.

ఫొనెటిక్ కీబోర్డ్ (Phonetic Keyboard) అక్షరాలు, పదాలు ఉచ్చారణ అనుసారం ఇంగ్లీషులో టైప్ చెయ్యడం.

| | | |
|---|---|---|
| Namaste – నమస్తే | Shubham– శుభం | Patnam – పట్నం |
| Kartavyam – కర్తవ్యం | Patrika – పత్రిక | Dabbu – డబ్బు |
| Pakshi – పక్షి | Rushi – ఋషి | Baanamu – బాణము |



ఇన్‌స్క్రిప్ట్ కీబోర్డ్ (Inscript Keyboard) దీనిని ఉపయోగించుటకు వర్ణమాల, గుణింతాలు ఎలాటైప్ చెయ్యాలో తెలిసి ఉండాలి.

కీబోర్డ్ లేఅవుట్‌ను స్క్రీన్‌పై పెట్టుకొని దాని సహాయంతో టైప్ చేసుకోవచ్చు. అవసరమైతే ఆన్‌లైన్ నిఘంటువులను సంప్రదించవచ్చును. ఈ విధంగా 'ఈమెయిల్'లో కూడా తెలుగులో టైప్ చెయ్యవచ్చును. ఇప్పుడు మీరు తెలుగులో మంచి చక్కని ఆకర్షణీయమైన శుభాకాంక్షల కార్డులు తయారు చేసి స్నేహితులకు, బంధువులకు ఈమెయిల్ ద్వారా పంపండి.



**నేనివి నేర్చుకున్నా/తెలుసుకున్నా.**

పండుగలు జరుపుకోవడం వలన వాటి వెనుక ఉన్న చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు

9HJ3CH

**ఉ.సూ:** విద్యార్థులకు దసరా, దీపావళి మొదలైన పండుగల గురించి వివరించి, వాటిని జరుపుకొనుటలో వాటి వెనుక ఉన్న అంతర్యాన్ని వివరించండి.